# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శుక్రవారం | 18 ఏప్రిల్ 2025 | పేజీలు 8


# కాంగ్రెస్‌ది త్యాగాల చరిత్ర



## పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి

ధర్నాలో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

హైదరాబాద్ పెన్ పవర్: దేశ ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పేర్కొన్నారు. 'నేషనల్ హెరాల్డ్' కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఈడీ ఛార్జిషీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ గురువారం సంగారెడ్డి పాత బస్టాండ్ సమీపంలో

- మిగతా 3లో...

మీడియాతో మాట్లాడుతున్న బాలానగర్ డిసిపి సురేష్ కుమార్



భవనం పైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్న మృతురాలు తేజస్వినీరెడ్డి..



# కన్న కొడుకులను చంపి... సూసైడ్ చేసుకున్న తల్లి


## మేడ్చల్ జిల్లా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణం చోటుచేసుకుంది..



తల్లి చేతిలో హత్యకు గురైన హర్షిత్‌రెడ్డి, ఆశిష్‌రెడ్డి.. ఫైల్‌ఫోటో..

- గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కన్నీరు పెట్టించే ఘటన..
- 6 పేజీల సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకున్న తేజస్వినీరెడ్డి(35)..
- కుటుంబ కలహాలు..ఆరోగ్య సమస్యలు.. మానసిక వ్యధే ఆత్మహత్యకి కారణం..
- మృతురాలు తేజస్వినీరెడ్డి భర్త ఓ ప్రైవేటు ఫార్మా కంపెనీలో పనిచేస్తున్నాడు..
- మీడియాతో మాట్లాడిన బాలానగర్ డిసిపి సురేష్ కుమార్..

-2లో



ఆత్మహత్య చేసుకున్న తేజస్వినీరెడ్డి.. ఫైల్‌ఫోటో..

# ఆ 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేస్తాం

- ఐటీ హబ్ ఏర్పాటుపై అధికారులతో సమీక్ష
- పుప్పాలగూడ పరిసరాల్లోని 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి
- ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వెల్లడి

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్‌లోని పుప్పాలగూడ పరిసర ప్రాంతాల్లో 450 ఎకరాలలో ఐటీ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు ఐటీ హబ్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ,

-3లో



# అన్నదాతల చెంతకే అధికారులు

- కోర్టుల్లో లేని అన్నిరకాల భూ సమస్యలకు పరిష్కారం
- రైతులందరికీ ఈ సేవలు పూర్తిగా ఉచితం
- ఎసైన్డ్ భూముల్లో అర్హులుంటే హక్కుల కల్పన
- 'భూభారతి' పైలట్ ప్రాజెక్టు ప్రారంభంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి

-3 లో

హైదరాబాద్ పెన్ పవర్: గ్రామాల్లోని రైతుల చెంతకే రెవెన్యూ అధికారులు వచ్చారని, కోర్టుల్లో లేని అన్ని రకాల భూముల సమస్యలను పరిష్కరిస్తారని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్టును నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలం కాజీపూర్‌లో గురువారం ఆయన ప్రారంభించారు.



మీడియాతో మాట్లాడుతున్న బాలానగర్ డిసిపి సురేష్ కుమార్



భవనం పైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్న మృతురాలు తేజస్వినీరెడ్డి..




# కన్న కొడుకులను చంపి... సూసైడ్ చేసుకున్న తల్లి

## మేడ్చల్ జిల్లా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణం చోటుచేసుకుంది..



తల్లి చేతిలో హత్యకు గురైన హర్షిత్‌రెడ్డి, ఆశిష్‌రెడ్డి.. ఫైల్‌ఫోటో..

- గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కన్నీరు పెట్టించే ఘటన..
- 6 పేజీల సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకున్న తేజస్వినీరెడ్డి(35)..
- కుటుంబ కలహాలు..ఆరోగ్య సమస్యలు.. మానసిక వ్యధే ఆత్మహత్యకి కారణం..
- మృతురాలు తేజస్వినీరెడ్డి భర్త ఓ ప్రైవేటు ఫార్మా కంపెనీలో పనిచేస్తున్నాడు..
- మీడియాతో మాట్లాడిన బాలానగర్ డిసిపి సురేష్ కుమార్..



ఆత్మహత్య చేసుకున్న తేజస్వినీరెడ్డి.. ఫైల్‌ఫోటో..

**జీడిమెట్ల, పెన్ పవర్, ఏప్రిల్ 17:** కుటుంబ కలహాలు, మానసిక వ్యథ, పిల్లలకు ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్న ఓ కుటుంబంలో నెలకొన్న విషాదం స్థానికులను కంటతడి పెట్టిస్తుంది.. 6 పేజీల సూసైడ్ లెటర్ రాసిన ఆ ఇల్లాలు కొబ్బరి బోండాలు నరికే పదునైన కత్తితో, తన ఇద్దరు పిల్లలను నరికి తను ఆత్మహత్య చేసుకున్న ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా జీడిమెట్ల పి.యస్ పరిధి గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో వెంకటేశ్వరరెడ్డి, తేజస్వినీరెడ్డి దంపతులకు హర్షిత్‌రెడ్డి(11) ఆశిష్‌రెడ్డి(9) ఇద్దరు కుమారులు.. నివాసం ఉంటున్నారు.. తండ్రి వెంకటేశ్వర రెడ్డి ఓ ఫార్మా కంపెనీలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడని పోలీసుల విచారణలో తేలినట్లు బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ తెలిపారు..

## కొడుకులను చంపేసి, తను ఆత్మహత్య..

గాజులరామారంలో గురువారం నెలకొన ఈ దారుణ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు.. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో పలు సమస్యలతోనే ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.. ఇద్దరు పిల్లలను కొడవలితో నరికి చంపిన తల్లి ఆ తర్వాత బిల్డింగ్‌పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలిందని డిసిపి మీడియాకు వివరించారు.. మృతురాలు తేజస్వినీరెడ్డి 6 పేజీల లేఖలో పలు సమస్యలను స్పష్టంగా పేర్కొన్నట్లు డిసిపి సురేష్ కుమార్ తెలిపారు..

## అనారోగ్య సమస్యలు..! మానసిక వ్యథ..! కుటుంబ కలహాలు..!

ఏ తల్లైనా తన పిల్లలకు చిన్న దెబ్బ తగిలినా తట్టుకోలేదు. అలాంటిది చంపాలని అనుకుంటుందా..? అది కూడా అత్యంత కిరాతకంగా నరికి చంపాలనుకుంటుందా..? గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లో దారుణ ఘటనపై సూసైడ్ లేఖలోని విషయాలు అంతు చిక్కడంలేదు.. గత కొంతకాలంగా పిల్లలతో పాటు తల్లి తేజస్వినీరెడ్డి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నామని, కుటుంబ కలహాలు కూడా ఒక కారణమని, మానసిక వ్యథను అనుభవిస్తున్న తేజస్వినీరెడ్డి..! గురువారం ఇద్దరు కుమారులు హర్షిత్‌రెడ్డి(11), ఆశిష్‌రెడ్డి (9) లను, తల్లి కత్తితో నరికి చంపడం, ఆరు అంతస్తుల భవనంపై నుండి దూకి, తనుకూడా ఆత్మహత్యకు పాల్పడటం వెనుక, ప్రధాన కారణాలను సూసైడ్ లేఖలో తేజస్వినీరెడ్డి పేర్కొన్నట్లు డిసిపి సురేష్ కుమార్ తెలిపారు.. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.. హర్షిత్ రెడ్డి అక్కడిక్కడే మృతిచెందగా..! రెండవ అబ్బాయి ఆశిష్‌రెడ్డి హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించాడని తెలిపారు..

మృతురాలు తేజస్వినీరెడ్డి పిల్లలను, ఏకారణంతో హత్యచేసిందో..? తను కూడా 6వ అంతస్తునుండి దూకి చనిపోయిందో పోలీసులు ఆరా తీస్తున్నారు. సన్నిహితులు, కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి పిలిపిస్తున్నారు. ఆమె భర్త వెంకటేశ్వరరెడ్డి ప్రయివేట్ పార్మా కంపెనీలో పని చేస్తున్నారు. ఆమెమానసిక స్థితి సరిగా లేకపోవడం.. ఒకవైపు పిల్లల ఇద్దరికి అనారోగ్య సమస్యలు, కుటుంబపరమైన మస్యల కారణంగా ఈ దారుణానికి పాల్పడి ఉంటుందని ప్రాథమికంగా పోలీసులు అంచనా వేస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు...

# అన్నదాతల చెంతకే అధికారులు

- మొదటి పేజీ తరువాయి

వికారాబాద్ జిల్లా పూడూరులో నిర్వహించిన అవగాహన సదస్సులోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ... "రైతుకు పైసా ఖర్చు లేదు. రూ.వెయ్యి చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరమూ లేదు. పూర్తి ఉచితంగా భూసమస్యలను పరిష్కరించే విధానాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకొచ్చింది. భూభారతి చట్టం ఆమోదం సందర్భంగా శాసనసభలో భారాస నాయకులు అడ్డంకులు సృష్టించారు. అయితే, ప్రతిపక్షంలోని కొందరు సభ్యులు ధరణితో తమ హక్కులు పెండింగ్‌లో పడ్డాయని సభలోనే నాకు చెప్పారు. భారతికి బదులు భరత్‌రెడ్డి అని, తొమ్మిదెకరాలకు తొమ్మిది గుంటలుగా పాసుపుస్తకంలో నమోదైందని... అధికారుల వద్దకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. ఇకపై అలాంటి సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి. డబ్బే ముఖ్యమని భావించిన గత ప్రభుత్వంలా కాకుండా రైతుకు, భూమికి మధ్య ఉన్న బంధాన్ని కాపాడేలా ఈ చట్టం ఉంది' అని పేర్కొన్నారు.

**కోర్టుల్లో కేసులతో అడ్డంకులు సృష్టించారు**

"ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదురైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ధరణిని బంగాళాఖాతంలో వేశాం. గత పదేళ్లలో చేయని విధంగా ఇందిరమ్మ పాలనలో పనులు చేస్తున్నాం. దీంతో ప్రజల్లో కాంగ్రెస్‌కు మంచి మార్కులు వస్తున్నాయనే భయంతో ప్రతిపక్ష నాయకులు మాకు అడ్డం పడుతున్నారు. కోర్టుల్లో కేసులు వేస్తున్నారు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో వారికి రెండంకెల సీట్లు వచ్చాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ వారికి గత లోక్‌సభ ఎన్నికల అనుభవమే ఎదురవుతుంది. ఇందిరమ్మ ప్రభుత్వం గతంలో పేదలకు భూములు ఇచ్చింది. గులాబీ నేతలు లక్షల ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టారు. భూభారతితో ఆడిట్ నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకుని నిజమైన పేదలకు పంచుతాం. ఎసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న వారిలో అర్హులుంటే హక్కులు కల్పిస్తాం. మద్దూరు మండలం కాజీపూర్‌లో ప్రసంగిస్తున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చిత్రంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి తిరుపతిరెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, నారాయణపేట గ్రంథాలయ కమిటీ ఛైర్మన్ వి.విజయ్‌కుమార్

**భయపెట్టి ఎక్కువ భూములు రాసుకున్నారు**

గత ప్రభుత్వంలో భారాస నాయకులు రెవెన్యూ అధికారులను భయపెట్టి పాసుపుస్తకాల్లో ఎక్కువ భూములు రాయించుకున్నారు. ఫలితంగా గ్రామాల్లో ఆర్‌ఎస్‌ఆర్ సమస్యలు వచ్చాయి. కొందరికి పాసుపుస్తకాల్లో తక్కువ నమోదైంది. ఇలాంటి ఉదంతాలపై సర్వే చేయించి మార్పు తీసుకొస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి, భూచట్టాల నిపుణుడు భూమి సునీల్ లాంటి ఎందరో ప్రముఖుల ఆలోచనలతో అక్షరరూపం దాల్చిన ఈ చట్టం మరో వందేళ్లపాటు వర్ధిల్లుతుంది.

**మేలో జిల్లాకు ఒక మండలంలో అమలు**

వచ్చే నెల మొదటి వారం నుంచి రాష్ట్రంలోని 28 జిల్లాల్లోని ఒక్కో మండలంలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తాం. ఆలోపు ప్రస్తుతం నాలుగు మండలాల్లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టుతో దాదాపు అన్ని సమస్యలను పరిష్కరిస్తాం. జిల్లా కలెక్టర్లు ప్రతి జిల్లాలోని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. గత ప్రభుత్వం రద్దు చేసిన రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణలో భాగంగా మేలో గ్రామ పరిపాలన అధికారులను నియమిస్తాం. ఆరువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి, శిక్షణ ఇస్తాం. భూముల రిజిస్ట్రేషన్ సందర్భంగా సర్వేపటం ఆన్‌లైన్ చేసే విధానాన్ని తీసుకొస్తాం" అని మంత్రి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, భూమి సునీల్, నాయకులు సీతాదయాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆన్‌లైన్ దరఖాస్తులు అక్కర్లేదు**

'సర్, ఎన్నో ఏళ్లుగా భూమిలోనే ఉన్నప్పటికీ మాకు హక్కులు కల్పించడం లేదు. భూభారతితోనైనా కల్పించండి' అంటూ నారాయణపేట జిల్లా మద్దూరు మండలం కాజీపూర్‌నకు చెందిన మహిళా రైతులు సాయమ్మ, అనంతమ్మలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం కాజీపూర్‌లో భూభారతి రెవెన్యూ సదస్సును మంత్రి గురువారం ప్రారంభించిన సందర్భంగా ఈ సంఘటన చోటుచేసుకుంది. వారి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. భూసమస్యలపై గతంలో మాదిరి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, పైలట్ మండలాల్లో అధికారులే దరఖాస్తులను స్వీకరిస్తారని మంత్రి సూచించారు. ఈ సదస్సులో రైతులు 42 దరఖాస్తులు సమర్పించారు. భూభారతి చట్టం రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన నిపుణుడు భూమి సునీల్ మాట్లాడుతూ... భూసమస్యలపై ధరణి చట్టం కోర్టుకు వెళ్లమంటుందని, భూభారతి పరిష్కారం చూపుతుందన్నారు. ప్రతిరైతూ ఈ చట్టంలోని 4(5), 4(6) సెక్షన్లపై అవగాహన పెంచుకోవాలన్నారు. భూమి ఉండీ రికార్డుల్లోకి ఎక్కని వారు ఈ సెక్షన్ల ఆధారంగా ప్రశ్నించే అవకాశం ఉందన్నారు. ప్రతి డిసెంబరులో ఆ ఏడాదిలో మారిన భూముల వివరాలన్నీ గ్రామ భూఖాతాలో రాస్తారని, ఆయా వివరాలను పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శిస్తారన్నారు. మొదటి రోజు ఇలా... రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాలుగు పైలట్ మండలాల్లోని రెండేసి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు, మిగిలిన జిల్లాల్లో అవగాహన సదస్సులు జరిగాయి. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో కలెక్టర్ దివాకర టి.ఎస్, ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాశ్ సదస్సును ప్రారంభించగా 650 దరఖాస్తులు వచ్చాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీజ, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ప్రారంభించగా 112, కామారెడ్డి జిల్లా లింగంపేటలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో ప్రభాకర్ ప్రారంభించగా 319 అర్జీలు వచ్చాయి. వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో నిర్వహించిన అవగాహన సదస్సులో సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి విప్ పట్నం మహేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రతీక్‌జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ... గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో గ్రామాల్లో కుటుంబాల మధ్య విభేదాలు తలెత్తాయని, వాటికి భూభారతి అడ్డుకట్ట వేస్తుందన్నారు.

# కవిత ఘరానా రౌడీ కాబట్టే ఢిల్లీకి వెళ్లి లిక్కర్ వ్యాపారం చేశారు

- కేసీఆర్ మంచివాడు.. నేను రౌడీనంటూ కవిత వ్యాఖ్యలపై స్పందించిన టీపీసీసీ చీఫ్
- ఆమె ఘరానా రౌడీ అని మహిళలందరికీ తెలుసని వ్యాఖ్య
- బీఆర్ఎస్ పార్టీలో రౌడీలకు తక్కువేమీ లేదని వ్యాఖ్య

హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఘరానా రౌడీ అని, అందుకే ఢిల్లీకి వెళ్లి మద్యం వ్యాపారం చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. తన తండ్రి కేసీఆర్ మంచివాడని, కానీ తాను అలా కాదని, రౌడీనంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కవిత, బీఆర్ఎస్ నేతలు ఎన్నో సందర్భాలలో అహంకార ధోరణిని ప్రదర్శించారని అన్నారు. తాను రౌడీని అంటూ కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలను చూశానని, కానీ ఆమె ఘరానా రౌడీ అనే విషయం ఈ రాష్ట్ర మహిళలందరికీ తెలుసని అన్నారు. ఆమె రౌడీ కాకపోతే లిక్కర్ దందా ఎలా చేస్తుందని ప్రశ్నించారు. అయినా మీ బీఆర్ఎస్ పార్టీలో రౌడీలకు తక్కువేమీ లేదని కవితను ఉద్దేశించి అన్నారు. 60 నుంచి 70 శాతం మంది రౌడీలు ఆ పార్టీలో ఉన్నారని అన్నారు.



## కాంగ్రెస్‌ది త్యాగాల చరిత్ర

- మొదటి పేజీ తరువాయి

పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని పదవికి అడ్డొస్తున్నారని భాజపా అగ్రనేత ఎల్‌కే ఆడ్వాణీని నరేంద్రమోదీ, అమిత్‌షాలు పక్కనపెట్టారని ఆరోపించారు. మతం ముసుగులో దేశ ప్రజలను భాజపా మభ్యపెడుతోందని, భవిష్యత్‌లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ధర్నాలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, నాయకులు పాల్గొన్నారు.

## ఆ 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులు, రెవెన్యూ శాఖ, స్పెషల్ పోలీసు సొసైటీలకు కేటాయించిన భూమిలో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇదివరకే వివిధ సంస్థలకు కేటాయించిన 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఆ ప్రాంతానికి సమీపంలోనే టీజీఐఐసీకి చెందిన 250 ఎకరాల భూమి కూడా ఉందని, ఈ రెండు ప్రాంతాలను కలిపి మొత్తం 450 ఎకరాలలో ఐటీ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్ ద్వారా దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రతిష్ఠాత్మక అవార్డు



హైదరాబాద్ పెన్ పవర్:తెలుగుదేశం సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అవార్డు వరించింది. 'ది ఫోరం ఆఫ్ యంగ్ గ్లోబల్ లీడర్స్' సంస్థ అవార్డుకు కేంద్ర మంత్రి ఎంపికయ్యారు. ప్రపంచవ్యాప్తంగా 50 దేశాలకు చెందిన 116 మందిని ఈ అవార్డులకు ఎంపిక చేయగా.. ఈ జాబితాలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు మరో ఆరుగురు భారతీయులు చోటు దక్కించుకున్నారు. వేర్వేరు రంగాల్లో తమదైన ముద్ర వేసి, ప్రపంచ స్థితిగతుల అభివృద్ధికి కృషి చేసిన 40 ఏళ్ల లోపు వ్యక్తులను యంగ్ గ్లోబల్ లీడర్స్ సంస్థ అవార్డులతో సత్కరిస్తుంది.

**అవార్డుకు ఎంపికైన భారతీయులు వీరే..**

అనురాగ్ మాలూ– పర్వతారోహకుడు, వ్యవస్థాపకుడు %d%
ఒరోఫైల్ వెంచర్స్ లో కినోట్ స్పీకర్
రితేష్ అగర్వాల్– ఓయో హోటల్స్ అండ్ హోమ్స్ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈవో
నిపున్ మల్హోత్రా– నిప్మాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు
అలోక్ మెడికేపుర అనిల్– నెక్స్ట్ బిగ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు, ఎండీ
కింజరాపు రామ్మోహన్ నాయుడు– భారత పౌర విమానయాన శాఖ మంత్రి
నటరాజన్ శంకర్– బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎండీ, భాగస్వామి
మానసి సుబ్రమణ్యం– పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా చీఫ్ ఎడిటర్, వైస్ ప్రెసిడెంట్

## గ్రూప్-1 నియామకాలపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

- గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు
- ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వవద్దన్న హైకోర్టు
- సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించవచ్చని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్-1 నియామక ప్రక్రియపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 నియామక ప్రక్రియపై విచారణ పూర్తయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను ఇవ్వవద్దని ఆదేశించింది. అయితే వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను మాత్రం కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. గ్రూప్-1 ఫలితాలు రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. రెండు సెంటర్లలోనే 74 మందికి ర్యాంకులు వచ్చాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. గ్రూప్-1 ఫలితాల్లో అవకతవకలు జరిగాయనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. తెలుగు మీడియం విద్యార్థులను నిర్లక్ష్యం చేశారని ఆరోపణలు వచ్చాయి.

## హైదరాబాద్‌లో పెరగనున్న మెట్రో రైలు ఛార్జీలు

- తీవ్ర నష్టాల్లో హైదరాబాద్ మెట్రో రైలు
- నష్టాలను తప్పించుకునేందుకు ఎల్ అండ్ టీ సంస్థ కసరత్తులు
- ఇప్పటికే హాలీడే సేవర్ కార్డు, మెట్రో కార్డుపై 10 శాతం డిస్కౌంట్ రద్దు
- బెంగళూరులో 44 శాతం పెంచిన మెట్రో రైలు ఛార్జీలు




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. మెట్రో రైలు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఎల్ అండ్ టీ సంస్థ తీవ్ర నష్టాల్లో కూరుకుపోవడంతో ఛార్జీలను పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఇదివరకే బెంగళూరు మెట్రో ఛార్జీలను 44 శాతం మేర పెంచారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఛార్జీలను ఎంత పెంచాలనే అంశంపై ఎల్ అండ్ టీ కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగానే హాలీడే సేవర్ కార్డు, మెట్రో కార్డుపై లభించే 10 శాతం డిస్కౌంట్‌ను తొలగించింది. మెట్రో రైలు ప్రాజెక్టు కారణంగా ఎల్ అండ్ టీ సంస్థ భారీ నష్టాలను ఎదుర్కొంటోంది. సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం సుమారు రూ.6,500 కోట్ల నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఛార్జీల పెంపుదల కోసం ఎల్ అండ్ టీ గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. అయితే, పలు కారణాల వల్ల ప్రభుత్వం ఆ ప్రతిపాదనకు అంగీకరించలేదు.

# ఆ భగవంతుడు ఇవాళ అదే గోతిలో మిమ్మల్ని పడేశాడు: యాంకర్ శ్యామల

- టీటీడీ కేంద్ర బిందువుగా రాజకీయ దుమారం
- కూటమి నేతల రాజకీయాల పట్ల నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడంలేదన్న శ్యామల
- ఇప్పుడు మీరు చేస్తున్న పనులేంటి? అంటూ ఫైర్





**హైదరాబాద్ పెన్ పవర్:**టీటీడీ కేంద్ర బిందువుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల స్పందించారు. నాటి నుంచి నేటి దాకా కూటమి నాయకులు ఆ ఏడుకొండల వాడి చుట్టూ రాజకీయాలు చేయడం చూస్తే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. కల్తీ నెయ్యి అంటూ కల్తీ ఆరోపణలు చేసిన కల్తీ నాయకులూ... మరి ఇప్పుడు మీరు చేస్తున్న పనులేంటి? అంటూ మండిపడ్డారు. తిరుపతి వెంకన్న సన్నిధిపై డ్రోన్ తిరగడం మీ అసమర్థతకు నిలువెత్తు నిదర్శనం కాదా? తిరుపతి టిక్కెట్ కౌంటర్ లో తొక్కిసలాట జరిగి భక్తుల ప్రాణాలు పోవడం మీ నిర్లక్ష్యపు పాలనకు నిదర్శనం కాదా? నేడు తిరుపతి గోశాలలో వందలాది మూగజీవాలు ప్రాణాలు కోల్పోవడం మీ నీచపు రాజకీయాలకు నిదర్శనం కాదా? నిషేధం ఉన్నప్పటికీ వెంకన్న సన్నిధిపై విమానాలు ఎగరడం మీ చేతగానితనానికి నిదర్శనం కాదా...? కొందరు భక్తులు ఆలయం ప్రధాన ద్వారం వరకు చెప్పులు వేసుకొని వసున్నారు అంటే అది మీ సోయి లేని ఏలుబడికి సాక్ష్యం కాదా? అని శ్యామల ప్రశ్నాస్త్రాలు సంధించారు. "అయ్యా బాబు గారూ... ఇది మీ సర్కార్ లో వెంకన్న సన్నిధిలో జరిగిన జరుగుతున్న అపరాధాల చిట్టా! 2024 ఏప్రిల్ నుంచి నేటి వరకు 191 గోవులు చనిపోతే, అబ్బే అదేం లేదు అని చెప్పిన మీ చైర్మన్ పై ఏం చర్యలు తీసుకుంటారో చెప్పగలరా? నెయ్యి నెయ్యి అంటూ గోతులు తవ్వాలని చూసిన మిమ్మల్ని ఆ భగవంతుడు ఇవాళ అదే గోతిలో మిమ్మల్ని పడేశాడు.... చెరపకురా చెడేవు అంటే బహుశా ఇదే కాబోలు బాబు గారూ" అంటూ శ్యామల ధ్వజమెత్తారు.

ఈ మేరకు సోషల్ మీడియాలో తన పోస్టుకు సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్, ఐ-టీడీపీలను ట్యాగ్ చేశారు.

# తార్నాక ప్రాంతవాసులకు గుడ్ న్యూస్.. 8 ఏండ్ల ట్రాఫిక్ కష్టాలకు చెక్



**హైదరాబాద్ పెన్ పవర్:**గత కొన్ని రోజులుగా మూసి ఉన్న తార్నాక జంక్షన్ మళ్లీ వాహనదారులకు అందుబాటులోకి రానుంది. తార్నాక జంక్షన్?ను రీ ఓపెన్ చేసేందుకు ట్రాఫిక్ సిటీ పోలీసులు ఏర్పాట్లు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లాలాపేట్ వైపు వాహనాలు నేరుగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. రేపటి (ఏప్రిల్ 18) నుంచి మే 2 వరకు ట్రయల్ రన్ నిర్వహించనున్నారు పోలీసులు. మొత్తం 15 రోజుల ట్రయల్ రన్ అనంతరం.. శాశ్వతంగా ఆ జంక్షన్?ను వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తార్నాక జంక్షన్ క్లోజ్ చేసి ఉండటం వల్ల ఉస్మానియా వర్సిటీ, లాలాపేట మధ్య నేరుగా రాకపోకలు సాగించే వీలు లేదు. వర్సిటీ నుంచి లాలాపేట వెళ్లాలంటే తార్నాక జంక్షన్ నుంచి మెట్టగూడ వైపు ముందుకు వెళ్లి యూ టర్న్ తీసుకోవాల్సి ఉంది. అలాగే.. లాలాపేట్ నుంచి వర్సిటీకి రావాలంటే తార్నాక జంక్షన్ నుంచి హబ్సిగూడ వైపు ముందుకు వెళ్లి యూటర్న్ తీసుకోవాలి.

దీంతో టైమ్ వృథా కావడంతో పాటు పెట్రోల్ వేస్ట్. ఇప్పటికే పెట్రోల్ ధరలు సెంచరీ దాటి చుక్కలు చూపిస్తుండగా.. ఈ యూటర్న్?లు వాహనదారులుగా ఇబ్బందిగా మారాయి. ఈ నేపథ్యంలో తార్నాక జంక్షన్?ను తెరవాలని గతకొద్ది రోజులుగా వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ట్రాఫిక్ పోలీసులు.. మళ్లీ జంక్షన్?ను రీ ఓపెన్ చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో తార్నాక ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### బీఆర్ఎస్ హయాంలో క్లోజ్

బీఆర్ఎస్ప్రభుత్వ హయాంలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పేరుతో ఎనిమిదేండ్ల కింద తార్నాక జంక్షన్‌ను మూసి వేశారు. జంక్షన్? సమీపంలో మెట్రో పిల్లర్‌అడ్డంగా ఉండడంతో ట్రాఫిక్‌జామ్‌ను నివారించాలని, వాహనాల ఫ్లో సులువుగా ఉంటుందని, ట్రాఫిక్ పోలీసుల అవసరముండబోదంటూ అటు రైల్వే డిగ్రీ కాలేజీ సమీపంలో, ఇటు ఐఐసీటీ సమీపంలో యూ-టర్న్‌లను ఏర్పాటు చేశారు. అయితే, ట్రాఫిక్‌సమస్య తీరకపోగా మరింత ఎక్కువైంది. రోజూ ఉదయం, సాయంత్రం పీక్?అవర్స్?లో రెండు వైపులా గంటల తరబడి వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభిస్తోంది. గతంలో ఒకరిద్దరు ట్రాఫిక్‌కానిస్టేబుల్స్ ఉన్నచోట నలుగురు కానిస్టేబుల్స్‌ను డ్యూటీ చేయాల్సి వస్తోంది. పైగా యూ-టర్న్‌ల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ప్రభుత్వం ట్రాఫిక్? సిగ్నల్‌సిస్టమ్‌పై పనిచేసే అర్కడేస్ కంపెనీతో పాటు జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్‌విభాగం, ట్రాఫిక్?పోలీసులతో ప్రత్యేక కమిటీ వేసింది. స్టడీ చేసి జంక్షన్?ను తిరిగి ప్రారంభించాలని సిఫారసు చేసింది.

# టన్నెల్ ప్రమాదంపై కీలక ప్రకటన చేయనున్న తెలంగాణ ప్రభుత్వం...?

- రెండు నెలల క్రితం సొరంగం పైకప్పు కూలి 8 మంది గల్లంతు,
- ఇద్దరి మృతదేహాలు వెలికితీత
- ముగింపు దశలో సొరంగంలో సహాయక చర్యలు!
- మిగిలిన ఆరుగురి ఆచూకీ లభించకపోతే 'మరణించినట్లు' ప్రకటించే సూచనలు



హైదరాబాద్ పెన్ పవర్:నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో సుమారు రెండు నెలల క్రితం జరిగిన ఘోర ప్రమాదానికి సంబంధించిన సహాయక చర్యలు తుది దశకు చేరుకున్నాయి. సొరంగం పైకప్పు కూలిన ఘటనలో గల్లంతైన ఆరుగురు కార్మికుల ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. రానున్న మూడు, నాలుగు రోజుల్లో మిగిలిన శిథిలాల తొలగింపు పూర్తయ్యాక కూడా వారి జాడ తెలియకపోతే, వారిని చట్టప్రకారం మరణించినట్లుగా ప్రకటించే అవకాశాలున్నాయని తెలుస్తోంది.ఫిబ్రవరి 22న జరిగిన ఈ దుర్ఘటనలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరి మృతదేహాలను సహాయక బృందాలు ఇప్పటికే వెలికితీశాయి. అప్పటి నుంచి, గల్లంతైన మిగిలిన ఆరుగురి కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, రైల్వే, హైడ్రా వంటి 11 సంస్థల బృందాలు గత రెండు నెలలుగా అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాయి. సొరంగంలో నిరంతరాయంగా ఊరుతున్న నీరు, భారీగా పేరుకుపోయిన బురద, రాళ్లు, లోహపు శకలాలు సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. మొత్తం 324 మీటర్ల మేర సొరంగం పైకప్పు కూలిపోగా, ఇప్పటివరకు దాదాపు 288 మీటర్ల మేర శిథిలాలను తొలగించారు. ఇంకా 36 మీటర్ల భాగంలోని శిథిలాలను తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. "కూలిన ప్రాంతంలో చివరి 43 మీటర్ల భాగాన్ని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ), ఇతర ఏజెన్సీలు అత్యంత ప్రమాదకరమైన 'నో మ్యాన్స్ జోన్'గా గుర్తించాయి. అక్కడ ఎలాంటి ఆపరేషన్ చేయడం సాధ్యం కాదు. ఆ ప్రాంతంలో యంత్రాలతో పనులు చేపడితే సహాయక సిబ్బందికే ముప్పు వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరించారు" అని ఎస్ఎల్‌బీసీ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి బుధవారం మీడియాకు వివరించారు. రానున్న 3-4 రోజుల్లో మిగిలిన 36 మీటర్ల శిథిలాలను తొలగిస్తామని, అక్కడ కూడా కార్మికుల ఆచూకీ లభించకపోతే, తదుపరి చర్యల కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, క్లిష్టమైన చివరి 50 మీటర్ల భాగంలో (క్రిటికల్ జోన్) సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించి, మృతదేహాలను వెలికితీసే మార్గాలను అన్వేషించేందుకు తెలంగాణ ప్రభుత్వం బుధవారం 11 మంది సభ్యులతో కూడిన ఒక సాంకేతిక నిపుణుల కమిటీని నియమిస్తూ జీవో జారీ చేసింది. "గల్లంతైన ఆరుగురు కార్మికుల మృతదేహాలను గుర్తించి, వెలికితీసి, వారి కుటుంబాలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. వారు క్లిష్టమైన జోన్‌లోని బురదలో కూరుకుపోయి ఉండే అవకాశం ఉంది" అని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. ఒకవేళ అన్ని ప్రయత్నాలు విఫలమై, కార్మికుల ఆచూకీ లభించని పక్షంలో, చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసి, వారిని 'మరణించినట్లుగా భావించి' ప్రకటించడమే ప్రభుత్వానికి మిగిలిన మార్గమని సంబంధిత వర్గాలు అంటున్నాయి. అనంతరం, ప్రభుత్వం ప్రకటించిన రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియాను మృతుల కుటుంబాలకు అందజేయనున్నారు. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడం చాలా కష్టతరంగా మారిందని అధికారులు చెబుతున్నారు

# వదిలిపెట్టి వెళ్లడమే మీ ఏకైక బంధం.. పాక్ ఆర్మీ చీఫ్‌కు ఇండియా స్ట్రాంగ్ రిప్లై





హైదరాబాద్ పెన్ పవర్: కాశ్మీర్‌పై దాయాది దేశం పాకిస్తాన్ మరోసారి విషం కక్కింది. కాశ్మీర్ ముమ్మాటికీ మాదేనని.. ఏ శక్తి దానిని మా నుంచి వేరు చేయలేదని పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ చేసిన వ్యాఖ్యలు మరోసారి రెండు దేశాల మధ్య అగ్గిరాజేశాయి. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలకు భారత విదేశాంగ శాఖ అదే రీతిలో దిమ్మతిరిగే పోయే రిప్లై ఇచ్చింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలపై గురువారం (ఏప్రిల్ 17) మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రపాలిత ప్రాంతమైన కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగమని ఆయన నొక్కి చెప్పారు. భారత భూభాగమైన కశ్మీర్ పాక్ జీవనాడి ఎలా అవుతోందని ప్రశ్నించారు. కాశ్మీర్‌పై పాక్‌కు ఎలాంటి హక్కు లేదని.. కశ్మీర్ ముమ్మాటికీ భారత్?లో అంతర్భామేనని తేల్చి చెప్పారు. పాకిస్తాన్‌కు కాశ్మీర్‌తో ఏమైనా సంబంధం ఉందంటే కేవలం అది.. పాక్ చట్టవిరుద్ధంగా కశ్మీర్లో ఆక్రమించిన భూభాగాలను ఖాళీ చేయడం మాత్రమేనని జైస్వాల్ కౌంటర్ ఇచ్చారు. అంతకుముందు ఓ కార్యక్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ.. "కశ్మీర్ విషయంలో మా వైఖరి స్పష్టంగా ఉంది. అది మా జీవనాడి (జుగులార్ సిర). కశ్మీర్‌ను మేం ఎప్పటికీ మరచిపోము. మా కాశ్మీర్ సోదరుల వీరోచిత పోరాటాన్ని వదిలిపెట్టము" అని హాట్ కామెంట్స్ చేశారు. అంతేకాకుండా హిందువులపైన మునీర్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. "మీరు మీ పిల్లలకు ఖచ్చితంగా పాకిస్తాన్ కథ చెప్పాలి. మన పూర్వీకులు జీవితంలోని ప్రతి అంశంలోనూ మనం హిందువుల కంటే భిన్నంగా ఉన్నామని భావించారు. మన మతాలు, ఆచారాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆశయాలు భిన్నంగా ఉంటాయి. అదే రెండు దేశాల విభజన సిద్ధాంతానికి పునాది వేసింది. విదేశాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులు దేశ రాయబారులు. వారంతా ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారు. వాళ్లకు భారతీయులతో సంబంధం లేదు" అని వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. జనరల్ మునీర్ చేసిన వ్యాఖ్యలపై భారత్ భగ్గుమంది. ఈ క్రమంలో దేశ విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలకు ధీటుగా బదులిచ్చారు.

## పంట బోదిలో వ్యాన్ పడి ఇద్దరు మృతి

మొగల్తూరు పెన్ పవర్: పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం నల్లవారి తోట వద్ద ఆయిల్ మినీ వ్యాన్ అదుపుతప్పి పంట బోదిలో పడటంతో పనులు చేస్తున్న ఇద్దరు ఉపాధి కార్మికులు మృతి చెందారు.

మరి కొంతమంది కార్మికులు తీవ్రం గా గాయపడ్డారు. వీరిని పోలీసులు నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వ్యాన్ కింద మరి కొంతమంది కార్మికులు ఉండే అవకాశం ఉండటంతో పోలీసులు జెసిబి సాయంతో పంటబోదు నుం చి వ్యాను బయటికి తీసారు. మృతులు మొగల్తూరు మండలం నక్క వారి పాలెని చెందిన కదలి పావని, గుబ్బల గంగాదేవి గా గుర్తించారు.

## కక్ష సాధింపు చర్యలకు చూడలేకే
# అక్రమ కేసులు నమోదు

హైదరాబాద్ పెన్ పవర్:కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేని మోడీ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని కూడగట్టుకొని వెంటిలేషన్ పై సర్కారును కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

**మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్**

హైదరాబాద్ పెన్ పవర్: కోరుట్ల మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ వస్తువులు వాడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ హెచ్చరించారు. జిల్లా అదనపు కలెక్టర్,మున్సిపల్ ప్రత్యేక అధికారి బి.ఎస్ లత అదనపు అదేశాల మేరకు

గురువారం మున్సిపల్ కమీషనర్ ఏ. మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు పట్టణం లోనీ టిఫిన్ సెంటర్లు,ఇతర వ్యాయపార సముదాయంలో దాడులు నిర్వహించి,అకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుని సుమారుగా 12 వేలు రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాపార సముదాయాల్లో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిచో ఎస్ డబ్ల్యు ఎం- -2019 చట్టం ప్రకారం జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలె అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, జగదీష్ మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

# భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం




**కరీంనగర్ పెన్ పవర్:** పెండింగ్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులకు మోక్షం
వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యూటేషన్ కు భూమి పటం.30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం.భూమికి భూధార్ సంఖ్య కేటాయింపునకు ప్రణాళికభూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు.భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.

భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి పాల్గొన్నారు.

భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్, చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు.

భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి. ఎన్ని రోజులలో పరిష్కరించాలి అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎ ల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు.

భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు.

ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డ్ డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూధార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.

ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజులల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.

పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు.

హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.

వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.

భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# లోకం కోసం శిలువనెక్కి యేసు క్రీస్తు..

**కరీంనగర్ పెన్ పవర్:** దైవ కుమారుడైన ఏసు క్రీస్తు మానవాళిని పాపాల నుంచి విముక్తం చేయడానికి శిలువ ఎక్కాడు. తన రక్తాన్ని చిందించి మనుషుల పాపాలనూ, దోషాలనూ ప్రక్షాళన చేశాడు. సర్వ లోకానికీ సార్వకాలికమైన శాంతి, క్షమల సందేశాన్ని తన త్యాగంతో ఏసు చాటి చెప్పాడు. ఆ పవిత్రమైన రోజే గుడ్ ఫ్రైడే.మానవునిగా జన్మించాడు కాబట్టి... దేవుని కుమారుడైన ఏసు ప్రభువు మానవ సహజమైన మరణాన్ని స్వీకరించాడు. తన మహిమను ప్రకటించి, లోకంలోని పాపాన్ని తొలగించడం కోసం మనుషులకు బదులుగా శిక్షను అనుభవించానని ప్రకటించాడు. తనను రక్షకుడిగా అంగీకరించిన వారికి పాప క్షమాపణ జరుగుతుందని చాటి చెప్పడానికి మూడవ రోజున తిరిగి సజీవుడై దర్శనమిచ్చాడు.దేవుడు తాను సృష్టించిన సకల జీవరాశుల్లో వివేకాన్నీ, జ్ఞానాన్నీ ఒక్క మానవుడికే ఇచ్చాడు. భూలోక రాజ్యంపై మనుషులకు ఆధిపత్యాన్ని ఇచ్చాడు. దేవుని ఆదేశాల ప్రకారం శాంతి సామరస్యాలతో, సహోదరభావంతో జీవించాల్సిన మానవులు దురాశతో, వ్యామోహాలతో పాప కార్యాలలో మునిగిపోయారు. భూమిని అశాంతిపాలు చేశారు. పతనమైపోతున్న మానవులకు మంచి మార్గాన్ని చూపించడానికి తన పుత్రుడైన ఏసు క్రీస్తును దేవుడు భూమి మీదకు పంపాడు. తన ప్రవర్తనతో, ప్రబోధాలతో మానవాళికి దిశా నిర్దేశం చేశాడు ఏసు ప్రభువు. ఈ లోకానికి తాను వచ్చిన కార్యం పూర్తయిందని ఆయన ముందే గ్రహించాడు. తన మరణం గురించి ఆయన ఒక రోజు ముందే... తన శిష్యులతో చేసిన విందు సందర్భంగా ఆయన ప్రకటించాడు.

యేసు క్రీస్తు శిష్యుడైన యూదా ఇస్కరియోత్ 33 నాణేల కోసం ఆయనకు ద్రోహం చేస్తాడు. ఏసు ఉన్న చోటెక్కడో సైనికులకు చెబుతాడు. సైనికులు క్రీస్తును బంధిస్తారు. అన్యాయమైన విచారణను న్యాయమూర్తుల బృందం ఒకటి జరిపి, ఆయనకు శిక్ష విధిస్తుంది. ఆ శిక్ష అమలు కోసం ఏసును శిలువపై మేకులతో కొట్టి, ఈడ్చుకొని వెళ్తారు. శిలువపై ఆయన ప్రాణాలను విడుస్తాడు. ఆ రోజు శుక్రవారం. అనంతరం మూడవ రోజున... ఆదివారం నాడు ఏసు క్రీస్తు పునరుత్థానం చెందాడు. తన మహిమను ప్రకటించాడు. ఆ రోజును 'ఈస్టర్ పండుగ'గా పాటిస్తారు.

**మరణించడానికి ముందు ఏసు క్రీస్తు చెప్పిన ఆఖరి ఏడు మాటలు:**

తన తండ్రి అయిన యెహోవాతో – "వీళ్ళేం చేస్తున్నారో వీరికి తెలియదు. వీళ్ళను క్షమించు."

శిలువలో తన పక్కన ఉన్న నేరస్తుడితో – "ఈ రోజు నేను నీకు మాటిస్తున్నాను, నువ్వు నాతోపాటు పరలోకంలో ఉంటావు."

తన తల్లితో– (యోహానును చూపించి) "ఇదిగో నీ కుమారుడు"... యోహానుతో– (తల్లి మరియాను చూపిస్తూ) "ఇదిగో! నీ తల్లి!"

తండ్రి అయిన యెహోవాతో – (ఏలీ, ఏలీ, లామా సబక్తానీ?) "దేవా! నా దేవా! నా చెయ్యి ఎందుకు విడిచిపెట్టావు?"


చివరి క్షణాలు దగ్గరవుతున్నప్పుడు – "నాకు దాహంగా ఉంది."

చివరి ఘడియల్లో – "ఇక సమాప్తమైపోయింది."

ఆఖరి మాటగా – "తండ్రీ! నీ చేతికి నా ఆత్మను అప్పగిస్తున్నాను."

గుడ్ ఫ్రైడే సందర్భంగా ఈ మాటలను ప్రత్యేకంగా గుర్తు చేసుకోవడం, ప్రత్యేకమైన ప్రార్థనలు చేయడం, ఉపవాస దినంగా పాటించడం ఆనవాయితీ. అలాగే 33 నాణేల కోసం ఆశపడిన శిష్యుడి వంచనకు చిహ్నంగా కొన్ని చోట్ల చర్చిలలో ముప్పై మూడు సార్లు గంటలను మోగిస్తారు. గుడ్ ఫ్రైడేని 'హోలీ ఫ్రైడే' అని కూడా అంటారు. మానవునిగా జన్మించాడు కాబట్టి... దేవుని కుమారుడైన ఏసు ప్రభువు మానవ సహజమైన మరణాన్ని స్వీకరించాడు. తన మహిమను ప్రకటించి, లోకంలోని పాపాన్ని తొలగించడం కోసం మనుషులకు బదులుగా శిక్షను అనుభవించానని ప్రకటించాడు. తనను రక్షకుడిగా అంగీకరించిన వారికి పాప క్షమాపణ జరుగుతుందని చాటి చెప్పడానికి మూడవ రోజున తిరిగి సజీవుడై దర్శనమిచ్చాడు. అజ్ఞానంతో తనను శిలువ వేస్తున్న వారిని క్షమించాలని తన తండ్రిని కోరిన ఏసు... నేరస్తులకు తన లోకంలో చోటు ఇస్తానని మాట ఇచ్చాడు. అజ్ఞానాన్ని విడిచిపెట్టి, దేవుణ్ణి ఆశ్రయిస్తే క్షమాపణ దొరుకుతుందని సందేశం ఇచ్చాడు. దేవునిపైనా, దైవ కుమారుడైన ఏసు క్రీస్తుపైనా విశ్వాసం ఉన్నవారికీ, ఏసు బోధలను మనసులో నిలుపుకొని, ఆయన చూపిన మార్గంలో జీవించినవారికీ పాపాల నుంచి విముక్తి కలుగుతుందనీ, పరలోకంలో వారికి శాశ్వత స్థానం లభిస్తుందనీ పవిత్ర గ్రంథాలు చెబుతున్నాయి. క్రీస్తు మరణం, మూడవ రోజున ఆయన పునరుత్థానం మానవాళి చరిత్రలో అపూర్వ ఘట్టాలు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలు క్రైస్తవ విశ్వాసానికి పునాది.

# ఈడీ కార్యాలయం ముందు ధర్నాలో పాల్గొన్న మంత్రి జూపల్లి




**కరీంనగర్ పెన్ పవర్:** హైదరాబాద్లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నా నిర్వహించారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎదుట గన్ పార్క్ నుండి ఈడీ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించింది. ఈడీ కార్యాలయం వద్ద టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు, ఇతర కాంగ్రెస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చర్యలను నిరసిస్తూ ఈ ధర్నా చేశారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... ఈ కేసు రాజకీయ కక్షతో పెట్టినదని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని సంస్థలను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయందోళనలతో నేషనల్ హెరల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ తన చార్జిషీట్ లో చేర్చిందని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీకి దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి బీజేపీ ఓర్వలేకపోతుందని, రానున్న ఎన్నికల్లో బీజేపీ పార్టీకి పుట్టగతులు ఉండవనే ఆందోళనతో... వారి ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈడీ, సీబీఐ, ఐటీ లాంటి దర్యాప్తు సంస్థలతో గాంధీ కుటుంబాన్ని భయ పెట్టాలనుకుంటే.. కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని, మీ బెదిరింపులకు లొంగే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గాంధీ కుటుంబ ప్రతిష్టను మసకబార్చాలనుకుంటే బీజేపీ పార్టీకి పుట్టగతులు ఉండవని అన్నారు. రాజకీయ బెదిరింపుల కోసం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సుబేందు అధికారి, అజిత్ పవార్, హిమంత బిస్వాస్, అశోక్ చావాన్, ప్రఫుల్ పటేల్, ఇలా ఎందరో నేతలపై చేసిన ఈడీ విచారణలు ఎక్కడి వరకు వచ్చాయని? వారు బీజేపీ కండువా కప్పుకోగానే ఎందుకు నిలిచిపోయాయని నిలదీశారు.

# సీతారామ ప్రాజెక్టు నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలి...



**హైదరాబాద్ పెన్ పవర్:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం లో సీతారామ ప్రాజెక్టు కాలువ పై కట్టిన పాసేజ్ పిల్లర్ కూలిన ప్రదేశాన్ని పరిశీలించిన బీజేపీ పార్టీ నాయకులు. అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయి లో మొదలు కాకముందే పిల్లర్లు కూలుతున్నాయి రెండు ప్రధాన కాలువలకు గండ్లు పడుతున్నాయి అని అన్నారు.గత కెసిఆర్ ప్రభుత్వం మొదట సుమారు 6700 కోట్ల రూపాయల వ్యయం తో ఈ సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిందని ఆ తరువాత ఈ ప్రాజెక్టు వ్యయం సుమారు 13500 వేల కోట్ల రూపాయలకు పెంచిందని ఇప్పుడు ఏకంగా 19800 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు ఈ ప్రభుత్వం సిద్ధం చేసిందని అన్నారు.ఈ సీతారామ ప్రాజెక్టు సుమారు 100 కిలోమీటర్ల పైన ఈ జిల్లా లో రెండు ప్రధాన కాలువలతో నిర్మాణం అయినదని 9 వేల క్యూసెక్కుల సామర్థ్యం తో ఈ ప్రాజెక్టు కట్టినారని అన్నారు కానీ గత వర్ష కాలం లో పడ్డ వర్షపు నీళ్లతో అంటే సుమారు 400 క్యూసెక్కుల నీటి ప్రవాహానికే పాల్వంచ మండలం బండ్రుగొండ వద్ద మరియు చంద్రుగొండ వద్ద మరి కొన్ని చోట్ల ఈ రెండు కాలువలకు గండ్లు పడ్డాయని అన్నారు అదే విధంగా కొద్దీ పాటి ప్రవాహానికే సీతారామ ప్రాజెక్టు కాలువ పై ములకలపల్లి మండలం లో పుసుగూడెం మాదారం మధ్యలో కాలువపై కట్టిన పాసేజ్ బ్రిడ్జ్ పిల్లర్ కుప్పకూలి పోయింది మరియు ట్రయల్ రన్ చెయ్యగానే ఈ రెండు కాలువల సైడ్ కాంక్రీట్ పెచ్చులు పెచ్చులు గా ఊడిపోతుందని అన్నారు వేల కోట్ల ప్రజా ధనాన్ని ప్రజల అవసరాల కోసం శాశ్వతంగా నిర్మించిన సీతారామ ప్రాజెక్టు పుర్తి స్థాయి లో ప్రారంభం కాకముందే పేక మేడలాగా కూలిపోతుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని అన్నారు సీతారామ ప్రాజెక్టు నిర్మాణ సంస్థ వద్ద గత ప్రభుత్వం భారీఎత్తున కమిషన్ తీసుకుంది మరియు గత ప్రభుత్వ పెద్దలకు ఆ నిర్మాణ సంస్థ వారు బంధువులు కాబట్టే ఎలా నిర్మించిన బిల్లులు వస్తాయి అనే ధైర్యం తో ఎటువంటి నాణ్యత లేకుండా అడ్డగోలుగా ప్రాజెక్టు పనులు చేసినారు అని అన్నారు ఈ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నిర్మాణ సంస్థ తో ఎటువంటి సంబంధం లేకుంటే తక్షణమే ఈ నిర్మాణ సంస్థ చేసిన పనుల మీద పూర్తి స్థాయి లో దర్యాప్తు చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన సంస్థ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని బీజేపీ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నాణ్యత లేకుండా సీతారామ ప్రాజెక్టు నిర్మించిన సంస్థపై బీజేపీ అధిష్టానానికి మరియు కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ ములకలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్,పువ్వల వినయ,గంధం ప్రసాద్గౌడ్ ,మాదారపు లక్ష్మణ్,మాలోత్ ప్రశాంత్,భట్టు నరేష్ ,సాయి,అజ్మీరా రాము, కృష్ణ,సూర్యం,జాటోత్ రవి,భూక్యా సాయి తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి కార్యక్రమం



**హైదరాబాద్ పెన్ పవర్:**చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల నందు భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలవేసి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప ఉపాధ్యాయుడని, రాజ నీతిజ్ఞుడు అని, తత్వవేత్తమరియు పండితుడని అని కొనియాడారు.

రాధాకృష్ణన్ గారు 1988 సెప్టెంబర్ 5 న మద్రాస్ రెసిడెన్సి తెలుగు కుటుంబంలో జన్మించారని, విద్యను అభ్యసించిన అనంతరం కలకత్తా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ గా విధులు నిర్వహించాడని, 1952 నుంచి 1962 వరకు భారతదేశ మొదటి ఉప రాష్ట్రపతిగా సేవలందించారని, ఆయన సాహిత్యంలో నోబెల్ బహుమతి 16 సార్లు, నోబెల్ శాంతి బహుమతి 11 సార్లు నామినేట్ కావడం జరిగింది. ఆయన పుట్టినరోజు తేదీ నే ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం జరుగుతుంది. 1962 నుంచి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం అనేది అమలులోకి రావడం జరిగింది. ఈయన 1975 ఏప్రిల్ 17 న మరణించడం జరిగిందని కావున సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాస్త్రీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న బోధనం గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆర్ ఈ పి ఎల్ ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ ఆదేశాల మేరకు ఆర్ఓఎం నరేశ్వర్ రెడ్డి, సీనియర్ సేఫ్టీ మేనేజర్ ఖాదర్ వలీ , ఆర్ఓ కుతుబుద్దీన్ భాష, టోల్ ప్లాజా మేనేజర్ శ్రీనివాసులు చిన్న బోధనం నందు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో పారామెడికల్ ఇంచార్జ్ అబ్దుల్ కలాం మరియు ఆర్పిఓ గోవర్ధన్ పాల్గొని ప్రమాదాలు ఎలా జరుగుతాయి అన్న వాటి మీద ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రొజెక్టర్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి క్లుప్తంగా వివరించారు. తద్వారా ప్రజలు మేలుకొని ప్రమాదాలు జరగకుండా హెల్మెట్ ధరించడము మరియు సీట్ బెల్ట్ వేసుకోవడం మద్యం సేవించి వాహనం నడపకూడదు అని మరియు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదు అని తెలిపి ప్రజలకు తెలియజేసి అక్కడి వారికీ మిఠాయిలు పంచి అనంతరం సేఫ్టీ ప్రార్థన చేపించడం జరిగింది.ఇందులో భాగంగా బలరాం, నరసయ్య ,రాజు , శ్రీకాంత్ టోల్ ప్లాజా సిబ్బంది మరియు చిన్న బోధనం ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఇందులో భాగంగా చిన్న బోధనంలోని ప్రజలు టోల్ సిబ్బంది ఇలాంటి అవగాహన సదస్సులు జరిపి ప్రజల్లో అవగాహన కల్పించారని ఇవాల్టి అవగాహన సదస్సులో తాము ఎంతో నేర్చుకున్నామని టోల్ ప్లాజా సిబ్బందిని చిన్న బోధనం ప్రజలు అభినందించడం జరిగింది.

# అభివృద్ధికి సాయం అందించండి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఓబులంపల్లి గ్రామంలో అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆళ్లగడ్డ నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు, ప్రవాస భారతీయులు గౌరు రామకృష్ణారెడ్డి గురువారం కర్నూలు లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా గౌరు రామకృష్ణారెడ్డి తమ గ్రామంలో ప్రత్యేక అభివృద్ధి కోసం ఎంపీ నిధులను మంజూరు చేయాలని ఎంపీ శబరిని కోరారు. గౌరు విజ్ఞప్తి పట్ల ఎంపీ బైరెడ్డి శబరి కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గౌరు రామిరెడ్డి, ఓబులంపల్లి గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

**నల్గొండ పెన్ పవర్:** నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ చర్యలకు నిరసనగా నల్గొండలో కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి, ఈడీ, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని బలహీనపరచడానికి కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.

నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి, ఈడీ చర్యలను ఖండించారు. 'ఈడీ డౌన్ డౌన్', 'మోదీ డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

(ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఈడీ ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులు బనాయించిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక బీజేపీ ఇలాంటి కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని, దానిని బలహీనపరచడానికి బీజేపీ కుట్రలు చేస్తోందని ఆయన అన్నారు. కేంద్రంలో బీజేపీ అరాచక పాలన సాగిస్తోందని, దేశ సంపదను సంపన్నులు దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కుల గణన కోసం రాహుల్ గాంధీ పోరాడుతుంటే, దానిని జీర్ణించుకోలేక మోదీ ప్రభుత్వం ఈడీని అడ్డం పెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తోందని ఆయన విమర్శించారు. ముందు దేశ సంపదను దోచుకుంటున్న బీజేపీ నాయకులు, సంపన్నులపై కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్ని కుట్రలు పన్నినా రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతున్నామని, ఎన్నికల హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలే కాకుండా మళ్లీ వచ్చే ఐదు సంవత్సరాలు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం పతనం అవుతుందని, దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# తూకివాకంలోని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరు భేష్

**హైదరాబాద్ పెన్ పవర్:** తూకివాకంలోని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరు బాగుందని 16వ ఆర్థిక కమిషన్ బృందం కితాబిచ్చారు. గురువారం ఉదయం తూకివాకం నందలి తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ (చెత్త నుండి సంపద కేంద్రం) ను పరిశీలించిన 16వ ఆర్థిక కమిషన్ బృంద సభ్యులు రిత్విక్ పాండే, అన్నే జార్జ్ మ్యాథ్యూ, కేకే మిశ్రా, అభయ్ మీనన్, ఆదిత్య పంత్, అమృత తదితర సభ్యులు పరిశీలించగా సదరు ప్లాంట్ నందు ఘన వ్యర్థాల నిర్వహణ, తడి చెత్త నిర్వహణ కంపోస్టు, బయో మెథనైజేషన్ ప్లాంట్, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ తదితర యూనిట్ల గురించి ప్రిన్సిపాల్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సురేష్ కుమార్, జే.నివాస్, తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య పలు అంశాలు వివరించారు.



ఈ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా సుస్థిర వ్యవస్థ ఏర్పాటుతో చెత్త నుండి సంపద తయారీ విధానంపై వివరించారు. తిరుపతి నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త ద్వారా ఏర్పడిన పొడి చెత్త నిర్వహణ చేస్తారని, ఇందులో వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలు తదితరాలను ప్రాసెసింగ్ చేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తారని, తడి చెత్త ను నిర్వహణ చేసి కంపోస్టు ఎరువుగా మార్చి రైతులకు, ఉద్యానవనాలకు విక్రయిస్తారని, ఇక మార్కెట్ నుండి వెలువడే వ్యర్థాలు, హోటల్స్ నుండి సేకరించిన వ్యర్థాలను నిర్వహణ చేసి వంట గ్యాస్ ను ఉత్పత్తి చేసి విక్రయించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో ప్రతిరోజూ ఉత్పతి అయ్యే సుమారు 25 టన్నుల భవన నిర్మాణ వ్యర్థాలను నిర్వహణ చేసి ఆరు రకాలుగా గుల్ల, ఇసుకగా మారుస్తారని, ఇలా ఉత్పతి అయిన ఇసుక, గుల్ల తో పేవర్స్ తయారు చేస్తారని తెలిపారు. ప్రతిరోజూ తడి చెత్త 150 టన్నులు, 75 టన్నులు పొడి చెత్త నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ట్రీటెడ్ వేస్ట్ నీటిని పరిశ్రమలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు.

# బిజెపి అధికార బలంతో కాంగ్రెస్ను అణిచివేయాలని చూస్తే ప్రతిఘటన తప్పదు

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రంలో అధికారం లో ఉన్నామనని ఇకపై తామేఉంటామన్న బరితెగింపుతో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని చూస్తే ప్రతిఘటన తప్పదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులపై చార్జిషీట్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ కి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.

ఈ సందర్భంగా తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ బిజెపి అధికార బలంతో రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కి ఇష్టానుసారం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తన ఆధీనంలో ఉన్న ఈ డి, సి బి ఐ, ఎన్ ఐ ఏ వంటి జాతీయ దర్యాప్తు సంస్థలను తనకు ఊడిగం చేసే సంస్థలుగా మార్చుకుంటోందని మండిపడ్డారు. బిజెపి అనుసరిస్తున్న జాతీయ, ప్రజా వ్యతిరేక విధానాలను పార్లమెంట్లో ప్రశ్నిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలన్న దుర్మార్గపు ఆలోచనతో మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఇది అప్రజాస్వామికమని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బిజెపి నిజస్వరూపాన్ని బట్టబయలు చేసేలా పోరాటాలు చేస్తామన్నారు. ప్రజా చైతన్యంతో బిజెపిని గద్దె దించుతామని హెచ్చరించారు.

పార్లమెంట్లో ప్రశ్నిస్తున్నందుకు రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయించి ఆయనను పార్లమెంటు నుంచి బయటకు పంపేందుకు కుట్ర చేశారన్నారు. తాజాగా నేషనల్ హెరాల్డ్ ఆస్తులు జప్తు చేయడమే కాకుండా పార్టీ నేతలను కూడా జైల్లో పెట్టడానికి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్తో లింకు పెట్టి పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేయడం వెనుక బిజెపి అసలు రంగు బట్టబయలవుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన నేతలున్న కాంగ్రెస్ పార్టీని అక్రమ కేసులతో బెదిరించాలనుకోవడం బిజెపి మానుకోవాలన్నారు. లేని పక్షంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్ మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధమవుతుందన్నారు. దేశంలో మతతత్వ పోకడలతో అశాంతిని అబద్రతను సృష్టించి ప్రజలు ప్రశాంతంగా జీవించలేని పరిస్థితులు కల్పిస్తున్నారని విమర్శించారు

పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాఘాపాల్ రెడ్డి మాట్లాడుతూ

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మోడీ ప్రభుత్వం దేశభక్తి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ మతోన్మాద చర్యలకు పాల్పడుతోందన్నారు. ప్రజలను విభజించి పాలించడంలో బిజెపి, బ్రిటిష్ వారిని మించిపోతోందని ఆరోపించారు. ఇప్పటికే బిజెపికి వ్యతిరేకంగా యావత్ భారత ప్రజలు ఒక్కటవుతున్నారని త్వరలోనే ఆ పార్టీకి సరైన గుణపాఠం నేర్పిస్తారని హెచ్చరించారు. కార్మిక, కర్షక, విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కొత్త చట్టాలను తీసుకువచ్చి ప్రజాస్వామ్యంపై కొరడా ఝుళిపించడానికి బిజెపి సిద్ధమవుతుందన్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ జాతీయ నాయకుల పై కేసులు బనాయించడం జరుగుతోందన్నారు.

పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసిహులు మాట్లాడుతూ

భారతదేశంలో బిజెపి ఒక్కటే కొనసాగాలన్నట్లుగా నియంతృత్వపు పోకడలకు పోతోందని ఆరోపించారు ప్రజాస్వామ్య దేశంలో. నియంతృత్వానికి తావు లేదన్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను తప్పుడు కేసులతో బెదిరించడం, ప్రతిపక్ష పార్టీల నాయకులను ప్రలోభాలకు గురిచేసి తమ పార్టీ తీర్థం పుచ్చుకునేలా చేయడం, కూటమి పేరుతో ప్రాంతీయ పార్టీలను లోబరుచుకోవడం బిజెపికే సాధ్యమవుతుందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లోకేశ్వర్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ తలప దామోదర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు చెంగల్రాయలు, తలారి గోపి, నగర కార్యదర్శి మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు తవన్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.